**PRAKASAM DISTRICT COMMON EXAMINATION BOARD**
**PRE PUBLIC EXAMINATIONS-MARCH-2016**
**GENERAL SCIENCE , Paper – I**
(Physical Sciences)
(Telugu Version)

**Time: $2\frac{1}{2}$ Hours** **Parts A and B** **Maximum Marks : 50**

# Class-10 - QUESTION PAPER ANALYSIS

## PHYSICS:

| **CHAPTER / MARKS** | **5** | **4** | **2** | **1** | **½ (PART-B)** | **TOTAL** |
|---|---|---|---|---|---|---|
| 1-ఉష్ణం | | 1(15) | 1(1) | | 3(1,2,21) | 7½ |
| 3-పరావర్తనం | 1(23) | | | 1(9) | 2(3,4) | 7 |
| 5-సమతలాల వద్ద వక్రీభవనం | | | 1(2) | | 3(5,6,22) | 3½ |
| 6-వక్రతలాల వద్ద వక్రీభవనం | | | | | 2(23,24) | 1 |
| 7-కన్ను | | 1(16) | 1(3) | 1(10) | | 7 |
| 11-విద్యుత్ ప్రవాహం | | 2(17,18) | | 1(11) | 2(7,8) | 10 |
| 12-విద్యుదయస్కాంతత్వం | | | 1(4) | | 3(9,10,25) | 3½ |
| *Number in bracket indicates question number | | | | | | 39½ |

## CHEMISTRY:

| **CHAPTER / MARKS** | **5** | **4** | **2** | **1** | **½ (PART-B)** | **TOTAL** |
|---|---|---|---|---|---|---|
| 2-రసాయన సమీకరణాలు | 1(24) | | | 1(12) | 2(11.12) | 7 |
| 4-ఆమ్లాలు – క్షారాలు | | | 1(5) | 1(13) | 2(13,14) | 4 |
| 8-పరమాణు నిర్మాణం | | 1(19) | 1(6) | | 1(15) | 6½ |
| 9-ఆవర్తన పట్టిక | | | 1(7) | | 1(16) | 2½ |
| 10-రసాయన బంధం | | 1(20) | | | 2(17,18) | 5 |
| 13-లోహ శాస్త్రం | | 1(21) | | 1(14) | 1(19) | 5½ |
| 14-కర్బన సమ్మేళనాలు | | 1(22) | 1(8) | | 6(20,21,22,23,24,25) | 9 |
| *Number in bracket indicates question number | | | | | | 39½ |

ప్రశ్న పత్రం నందు ఫిజిక్స్ నందు గరిష్టంగా 39½ మార్కులకు ప్రశ్నలను ఇవ్వవచ్చును.

పాఠ్య పుస్తకములో **7** పాఠాలు ఉన్నాయి కనుక ఒక్కో పాఠానికి సరాసరిన **5**½ మార్కులను కేటాయించవచ్చును.
లేదా సరాసరిన ఒక్కో పాఠం నుండి కనిష్టంగా **4** లేదా **5** మార్కులు మరియు గరిష్టంగా **6** లేదా **7** మార్కులను కేటాయించవచ్చును.
ఈ ప్రశ్న పత్రము నందు **6** వ పాఠం నుండి కేవలం **1** మార్కు పొందేలా ప్రశ్నలను ఇవ్వడాన్ని బట్టి సరైన మార్కుల కేటాయింపు జరగలేదని తెలుస్తుంది.
**5** మరియు **12** పాఠాల నుండి కూడా కేవలం **3**½ మార్కులే కేటాయించబడినాయి.
**11** వ పాఠం నుండి **4** మార్కుల ప్రశ్నలను రెండింటిని ఇవ్వడంలో ఉద్దేశ్యం ఏమిటో అర్థం కాలేదు.
కేవలం ఒక్క **11** వ పాఠం నుండి **10** మార్కులకు ప్రశ్నలను కేటాయించటం సమంజసంగా అనిపించలేదు.

అంతే కాక ప్రశ్నల కేటాయింపులో కూడా కాన్సెప్ట్ సరిగా ఎన్నుకోబడలేదని స్పష్టంగా తెలుస్తుంది. ఎందువల్లనంటే .....
**3** వ పాఠం నుండి **7** మార్కులకు గాను ఉద్దేశించి **4** ప్రశ్నలు ఇవ్వబడినవి.
అయితే ఈ **4** ప్రశ్నలు కేవలం పుటాకార దర్పణం – అనే అంశం మీద ఇవ్వబడినాయి.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com

అదే విధంగా

5 వ పాఠం నుండి 3½ మార్కులకు గాను ఉద్దేశించి 4 ప్రశ్నలు ఇవ్వబడినవి.

అయితే వీటిలో 3 ప్రశ్నలు ఒకే అంశం మీద ఇవ్వబడినాయి. కొంచెం కూడా భిన్నంగా కనబడలేదు. వాటిని పరిశీలిద్దాం.

పార్ట్ – ఎ : ప్రశ్న 2 : సందిగ్ధ కోణం అనగా నేమి? సంపూర్ణాంతర పరావర్తనం ఎప్పుడు జరుగుతుంది?

పార్ట్ – బి : ప్రశ్న 5 : రెండు మాధ్యమాల జతకు సందిగ్ధ కోణం విలువ $60^0$. అయితే పతన కోణం విలువ ....... కు సంపూర్ణాంతర పరావర్తనం జరుగుతుంది.

A) $>60^0$ B) $=60^0$ C) $<60^0$ D) పైవన్నీ

పార్ట్ – బి : ప్రశ్న 22 : ఒక పతన కోణానికి వక్రీభవన కోణం విలువ $90^0$. అయితే ఆ పతన కోణాన్ని ...........అంటారు.

11 వ పాఠం నుండి 10 మార్కులకు ప్రశ్నలను 4 ఇవ్వగా అందులో 2 ప్రశ్నలు ఒకే అంశానికి సంబంధించినవి ఉన్నాయి.

పార్ట్ – ఎ : ప్రశ్న 17 : నిరోధాల సమాంతర సంధానం లో ఫలిత నిరోధానికి సూత్రాన్ని ఉత్పాదించమని ఇవ్వబడినది.

పార్ట్ – బి : ప్రశ్న 8 : 2Ω నిరోధం గల రెండు నిరోధాలను సమాంరంగా కలిపితే ఫలిత నిరోధం విలువ ...........

A) 4 Ω B) 2 Ω C) 0.5 Ω D) 1 Ω

పార్ట్ – ఎ : ప్రశ్న 17 సూత్ర ఉత్పాదన మరియు పార్ట్ – బి : ప్రశ్న 8 సూత్ర వినియోగం – ఒకే కాన్సెప్ట్.

ప్రశ్న పత్రం నందు కెమిస్ట్రీ నందు గరిష్టంగా 39½ మార్కులకు ప్రశ్నలను ఇవ్వవచ్చును.

పాఠ్య పుస్తకములో 7 పాఠాలు ఉన్నాయి కనుక ఒక్కో పాఠానికి సరాసరిన 5½ మార్కులను కేటాయించవచ్చును.

లేదా సరాసరిన ఒక్కో పాఠం నుండి కనిష్టంగా 4 లేదా 5 మార్కులు మరియు గరిష్టంగా 6 లేదా 7 మార్కులను కేటాయించవచ్చును.

ఈ ప్రశ్న పత్రము నందు 9 వ పాఠం నుండి కేవలం 2½ మార్కులు పొందేలా ప్రశ్నలను ఇవ్వడాన్ని బట్టి మరియు 14 వ పాఠం నుండి 9 మార్కులు పొందేలా ప్రశ్నలను ఇవ్వడాన్ని బట్టి సరైన మార్కుల కేటాయింపు జరగలేదని తెలుస్తుంది.

పైగా 14 వ పాఠం నుండి 8 ప్రశ్నలు ఇవ్వబడినాయి. పార్ట్– బి నందు జతపరచడంలో 5 ప్రశ్నలు ఇవ్వడం బాగుంది. అయితే మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్న కూడా అందులో నుండే ఇవ్వడం బట్టి ప్రశ్న పత్రం సరళి అర్థం అవుతుంది.

మొత్తం మీద ఈ ప్రశ్న పత్రం ఆదర్శవంతమైన ప్రశ్న పత్రం కాదని అభిప్రాయము.

పేపర్ సెట్టర్ ముందస్తు ప్రణాళిక (బ్లూ ప్రింట్ తయారు చేసుకోవడం) లేకుండానే ప్రశ్న పత్రం తయారు చేసినట్లు భావించవచ్చును.

ప్రశ్న పత్రం తయారు చేయాలి కనుక ఏవో కొన్ని ప్రశ్నల్ని క్యాజువల్‌గా ఇస్తే ప్రశ్న పత్రం తయారైనట్లే అన్న భావనలో ఇచ్చిన ప్రశ్న పత్రం లాగా ఉంది.

అయితే ప్రశ్నలను అవగాహన పరంగా ఇవ్వడం వల్ల మరియు కొన్ని ప్రశ్నలు సులభంగా అనిపించడం వల్ల విద్యార్థులు , ఉపాధ్యాయులకు ప్రశ్న పత్రం ఫరవాలేదు అనిపించేటట్లుగా ఉన్నది.

మరో ముఖ్యమైన విషయం

ప్రశ్న పత్రం విద్యార్థుల స్థాయిని అంచనా వేసేదిగా ఉండాలి గానీ వారి ఐ.క్యూ. ని కనిపెట్టేదిగా ఉండకూడదు.

ఈ ఎగ్జామ్స్ కేవలం కామన్ ఎగ్జామ్స్ (పబ్లిక్ ఎగ్జామ్స్) అని దృష్టిలో ఉంచుకుని ప్రశ్నలను రూపొందించాలనే తప్ప, టాలెంట్ టెస్ట్ లకు ప్రశ్నలు తయారు చేసేట్లుగా ఉండరాదు.

ప్రశ్న పత్రం ఉపాధ్యాయుని (తయారు చేసిన) ప్రతిభకు పట్టం కట్టేదిగా ఉండరాదు. అది విద్యార్థుల స్థాయిలో ఉండాలి. ఉపాధ్యాయులు ఎగ్జామ్స్‌కు విద్యార్థులను తయారు చేయించడంలో ప్రశ్నలను తారుమారు చేసి, ఇంటర్‌నెట్‌ల నుండి వెదికి, కఠిన ప్రశ్నలను రూపొందించి ఉపయోగించవచ్చు కానీ

కామన్‌గా రూపొందించే ప్రశ్న పత్రాలను ప్రభుత్వ పాఠశాలలలో ఉండే అన్ని స్థాయిల విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని తయారు చేయాలని మరువరాదు.

దయచేసి ఇటువంటి అభిప్రాయాలను సహృదయంతో, స్ఫూర్తిగా తీసుకుని ముమ్ముందు కాలంలో పేపర్ సెట్టర్స్‌గా వ్యవహరించే ఉపాధ్యాయ మిత్రులు ముందుగా ఒక నమూనా తయారు చేసుకుని, పాఠాల వారీగా కొన్ని భావనలను ఎంపిక చేసుకుని అన్ని పాఠాలకు తగు ప్రాధాన్యత లభించే విధంగా మరియు విభిన్న భావనల మీద ప్రశ్నలను ఇవ్వడం ద్వారా మంచి ప్రశ్న పత్రం రూపొందించగలరు.

## NOT ONLY TEXT BOOK MAY CHILD FRIENDLY
## BUT ALSO QUESTION PAPER SHOULD BE CHILD FRIENDLY

దయచేసి ఇటువంటి అభిప్రాయాలను సహృదయంతో, స్ఫూర్తిగా తీసుకుని ముమ్ముందు కాలంలో పేపర్ సెట్టర్స్‌గా వ్యవహరించే ఉపాధ్యాయ మిత్రులు ముందుగా ఒక నమూనా తయారు చేసుకుని, పాఠాల వారీగా కొన్ని భావనలను ఎంపిక చేసుకుని అన్ని పాఠాలకు తగు ప్రాధాన్యత లభించే విధంగా మరియు విభిన్న భావనల మీద ప్రశ్నలను ఇవ్వడం ద్వారా మంచి ప్రశ్న పత్రం రూపొందించగలరు.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com